సంక్షిప్తంగా...

● మాజీ ఎమ్మెల్యే విగ్రహావిష్కరణ

కవిటి: బొరివంక జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇచ్ఛాపురం మాజీ ఎమ్మెల్యే బెందాళం వేంకటేశ్వరశర్మ విగ్రహాన్ని ప్రజాప్రతినిధులు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. బొరివంక పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని వితరణ చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

● మాజీ సైనికులకు సత్కారం

సోంపేట: దేశానికి సేవ చేయడం దేవతలను అర్చించడం కంటే గొప్పవిషయమని వక్తలు అన్నారు. బారువ కొత్తూరులోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో 11 మంది మాజీ సైనిక ఉద్యోగులను ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం దుశ్శాలతో సత్కరించారు. మండలంలోని మత్స్యకార గ్రామాలకు చెందిన ఎనిమిది మంది మత్స్యకార యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. వీరిని బారువ మెరైన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మెరైన్ సీఐ వి.రమేష్ ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు.

● విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతి

కంచిలి: మండల కేంద్రంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న అబ్దుల్‌కలాం కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎలక్ట్రికల్ ఏఈ ఎస్.గురవయ్యను శుక్రవారం కలిసి విన్నవించారు.

● ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కంచిలి: కంచిలిలో కృష్ణాష్టమి వేడుకలను ముందస్తుగా శుక్రవారం నిర్వహించారు. స్థానిక హరే రామ హరే కృష్ణ భక్తుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను రాధాకృష్ణ ఆలయం ఆవరణలో చేపట్టారు. ముందుగా స్థానిక శివాలయం నుంచి వేదిక వరకు హరేరామ హరేకృష్ణ నామ సంకీర్తనతో భక్తులు ప్రదర్శన నిర్వహించారు.

● చదువుతోనే ఉజ్వల భవిష్యత్

పలాస: చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని పలాస–కాశీబుగ్గ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హనుమంతు ఎండు దొర అన్నారు. కాశీబుగ్గ యూసీ మాస్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు షీలును శుక్రవారం అందజేశారు. క్లబ్ ప్రతినిధులు తమ్మినేని మాధవరావు, నెమలపురి రామారావు, సత్యనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

వజ్రపుకొత్తూరు: దేవునల్తాడ గ్రామంలో శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహకాలు సర్పంచ్ టి.వరదరాజు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గుంటు వాసు అండ్ బ్రదర్స్ విజయ్, భాస్కరరావులు కలిసి పదో తరగతి పరీక్షలో 524 మార్కులు సాధించిన తెరిపల్లి సంతోషి, నల్లా మనీషలకు రూ.10 వేలు, రూ. 5 వేలు పోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎర్రన్న, హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, బి.నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.

● పాఠశాల అభివృద్ధికి విరాళం


టెక్కలి: కోటబొమ్మాళి మండలం పాడుగుపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీకి చెందిన సర్పంచ్ నూక శైలజ సత్యరాజ్ తనవంతు సాయంగా రూ. 40 వేలు విరాళంగా అందజేశారు. పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని విరాళాన్ని అందజేసి బోధన కోసం వలంటీర్ నియామకం చేయాలని సూచించారు. మాజీ సర్పంచ్ ఎండ భాస్కరరావు, ఎంపీటీసీ సింగూరు కళ్యాణి పాల్గొన్నారు.

● 140 యూనిట్ల రక్తదానం

టెక్కలి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టెక్కలిలో కళింగ కోమట్ల, వర్తక సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైశ్య సత్రంలో శుక్రవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది సునీత, రెడ్ క్రాస్ ప్రతినిధి చైతన్య పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో 140 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. జట్టు కలాసీలకు దుస్తులు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు లాడి శ్రీనివాస్, ప్రతినిధులు జె.రమణయ్య, బి.నాగేశ్వరరావు, డి.గోవిందరావు, ఎం.గోవిందరాజు, కె.తిరుమలరావు, ఎం.శంకర్ పాల్గొన్నారు.

● వ్యవసాయంపై మంత్రి వ్యాఖ్యలు విడ్డూరం

టెక్కలి: వ్యవసాయంపై మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి సత్తారు సత్యం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హయాంలో రైతులకు స్వర్ణయుగమని ఇటీవల మంత్రి గొప్పలు చెప్పుకున్నారని అయితే వారికి అవసరమైన విత్తనాలు అందజేయకపోవడం, ఎరువులు ఇవ్వకపోవడం, పంట పొలాలకు సాగు నీరు అందివ్వలేకపోవడం, అన్నదాత సుఖీభవ పథకంలో కోత విధించడం ఇదేనా మంత్రి చెప్పిన స్వర్ణయుగమని ఎద్దేవా చేశారు. రైతులకు అందాల్సిన ఎరువులను గ్రామాల్లో కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున దోపిడీ చేశారని.. వాటిపై మంత్రి ఎందుకు దృష్టి సారించలేదని ప్రశ్నించారు.



సంతబొమ్మాళి: భారతదేశం మ్యాప్ ఆకారంలో దండుగోపాలపురం విద్యార్థులు



పలాస: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తదితరులు



సోంపేట కోర్టుల సముదాయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి కె.కిశోర్‌బాబు



కంచిలి: మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి



ఇచ్ఛాపురం: పురపాలక సంఘం కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



వజ్రపుకొత్తూరు: పెద్ద మురహరిపురంలో సైనిక సేవా సమితి నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద స్వాతంత్ర్య వేడుకలు

ఆకాశమే హద్దుగా..
మువ్వన్నెల రెపరెపలు

ఊరూరా దేశభక్తి ఉప్పొంగింది. వీధివీధిలో.. ఆకాశమే హద్దుగా మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడింది. 79వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం టెక్కలి, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లు, కోర్టుల వద్ద జరిగిన కార్యక్రమాల్లో ఆయా విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని వక్తలు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారుచూపిన మార్గంలో నడవాలని సూచించారు. ఆగస్టు 15 సందర్భంగా పిల్లలకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. దేశ నాయకుల వేషాలతో చిన్నారులు అలరించారు.

–సాక్షి నెట్‌వర్క్



సోంపేట యువత ఆధ్వర్యంలో 531 అడుగుల జాతీయ జెండాతో తిరంగాయాత్ర



టెక్కలి కోర్టు సముదాయంలో జెండాను ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల



టెక్కలి వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేసి గౌరవ వందనం చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, నాయకులు



కవిటి: మండలపరిషత్ కార్యాలయం వద్ద జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్



కంచిలి: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఎన్.రమేష్‌కుమార్



వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పిరమిడ్ విన్యాసం



వజ్రపుకొత్తూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ యి.నీలవేణి



ఇచ్ఛాపురం రూరల్: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ బోర పుష్ప



పలాస: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస: కాశీబుగ్గ పోలీసు స్టేషన్ వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో సిబ్బంది



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం జెడ్పీహెచ్‌ఎస్ కంద్రవార్డు పాఠశాల విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు



టెక్కలి రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఆర్డీఓ ఎం.కృష్ణమూర్తి



సంతబొమ్మాళి: జెండా ఎగరవేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ రాజేశ్వరి



మందస: ఎంపీడీవో కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపీపీ దొక్కరి దానయ్య.



కవిటి: రెవెన్యూ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ బి.మురళీమోహనరావు



మందస: రెవెన్యూ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న తహసీల్దార్ మిస్క శ్రీకాంత్



కంచిలి: బూరగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు



కంచిలి జెడ్పీ హెచ్‌ఎస్ వద్ద జాతీయ నేతల వేషధారణలో విద్యార్థులు



పలాస: మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఉంగ ప్రవీణ



పలాస: జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి యు.మాధురి పతాకావిష్కరణ



టెక్కలి: మండల కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ అట్ల సరోజనమ్మ తదితరులు



నందిగాం: మండల కార్యాలయం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి



టెక్కలి: విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..



టెక్కలి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో పతాకాన్ని ఎగురవేస్తున్న చైర్మన్ కె.సోమేశ్వరరావు



టెక్కలి మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ విశ్వశాంతి రెడ్డి

● ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు
● మార్కెట్ స్థలం లేకపోవడంతో వ్యాపారులకు కష్టాలు
● పట్టించుకోని అధికారులు

బస్టాండ్‌లోనే బజారు..!

పలాస: పలాస డివిజన్‌లోనే అతిపెద్ద వ్యాపార కూడలిగా ఉన్నటువంటి కాశీబుగ్గ పట్టణంలో కాయగూరలు అమ్ముకోవడానికి సరైన స్థలం లేకపోవడంతో కాశీబుగ్గ బస్టాండు ఆవరణమే వారికి బజారుగా మారిపోయింది. దీంతో కాయగూరలు ఇతర దుకాణాలతో నిండిపోతోంది. ఫలితంగా ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. టెక్కలి నుంచి కాశీబుగ్గ మీదుగా ఇచ్ఛాపురం వరకు వెళ్లే అన్ని రకాల ఆర్టీసీ, ప్రైవేటు బస్సులన్నీ ఈ బస్టాండు నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే రాత్రీ, పగలు రద్దీగా ఉండే ఈ బస్టాండ్ చుట్టుపక్కల కాయగూరలు, ఇతర దుకాణాలతో నిండిపోతోంది. తప్పనిసరి పరిస్థితుల్లో కాయగూరలు అమ్ముకొని బతికే చిన్నచిన్న వర్తకులు ఈ బస్టాండునే ఆశ్రయిస్తున్నారు. ఇదిలా ఉండగా మరో పక్కన ఈ బస్టాండు వద్దనే చేపల బజారు కూడా ఉంది. ఈవిధంగా సరైన మార్కెట్ స్థలం లేకపోవడంతో





బస్టాండు ఆవరణలో కాయగూరల దుకాణాలు

వ్యాపారులు ఒక పక్క ఇబ్బందులు పడుతుండగా, మరో పక్క రైతులు కూడా పలాస – కాశీబుగ్గ పరిసర ప్రాంతాల నుంచి తాము పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకొచ్చి అమ్ముకోవడానికి నానా పాట్లు పడుతున్నారు. వారు కూడా రోడ్డు పక్కనే అమ్మకాలు చేపడుతున్నారు. దీంతో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. అలాగే పార్కింగ్ సమస్య కూడా తలెత్తుతోంది. రైతు బజారు ఏర్పాటు చేస్తామని గత కొన్నేళ్లుగా అధికారులు చెబుతున్నా అది ఆచరణకు నోచుకోవడం లేదు. అందువలన ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతు బజారు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు, వ్యాపారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

మార్కెట్ సదుపాయం లేదు



కాశీబుగ్గ పట్టణంలో సరైన మార్కెట్ సదుపాయం లేదు. చిన్న పొలంలో కాయగూరలు పండిస్తూ బతుకుతున్నాము. పండిన పంటను ఏ పూటకు ఆ పూట తీసుకొని వెళ్లి అమ్మితే తప్ప రోజు జరగదు. టౌనులో అమ్మడానికి వీలుకాక గ్రామల్లోకి తీసుకొని వెళ్లి అమ్ముతున్నాం.

– మదన బెహరా, రైతు, పలాస

రైతు బజారు ఏర్పాటు చేయాలి



కాశీబుగ్గలో రైతు బజారు ఏర్పాటు చేయాలి. ఎప్పటినుంచో నాయకులు చెబుతున్నా ఏర్పాటు చేయడంలో తాత్సారం చేస్తున్నారు. మార్కెట్ లేకపోవడం వల్ల రోడ్డు పక్కన అమ్ముకోవాల్సి వస్తోంది. మా బాధలు చెప్పుకోలేనివి. ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారుల ఇబ్బందులూ తప్పడం లేదు. – కౌశల్య ప్యాత్రో, కాయగూరల వ్యాపారి, కాశీబుగ్గ

యువజన సంఘం అన్నదానం

టెక్కలి: అభయం యువజన సేవా సంఘం ద్వారా దాతల సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. సేవా సంఘం మూడేళ్లు పూర్తి చేసుకుని నాలుగో వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా శుక్రవారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. సంఘం ఏర్పాటు చేసిన ఫుడ్‌బ్యాంక్ వద్ద దాతలు అనిత, విలియమ్స్, అశ్విత చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.సింహాచలం, ఎ.వీరభద్రం, డి.పూర్ణాచారి, జగదీష్ పారిడ పాల్గొన్నారు.

18న రైతు సమస్యలపై ర్యాలీ

టెక్కలి: టెక్కలి నియోజకవర్గంలో రైతు సమస్యలపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయ సిబ్బంది శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో ఉదయం తొమ్మిది గంటల నుంచి అంబేద్కర్ జంక్షన్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు నిర్వహించనున్న ర్యాలీలో అన్ని విభాగాల ప్రతినిధులతో పాటు రైతులు పాల్గొనాలని కోరారు.